# నీలి నీడలు

రచన:
బెలగాం భీమేశ్వరరావు

'ఒరేయ్, రమాపతీ! కష్టపడి చదువు, నిన్ను తప్పని సరిగా ఇంజనీరింగ్‌గాని, డాక్టర్ కోర్సుగాని చదివింపిస్తా,' నీకు అంతలా ఎందుకు చెప్తున్నానంటే, మంచి మార్కులు వస్తేగాని ఇంటర్వ్యూ మనకు కావలసిన గ్రూపులో మనకు సీటు దొరకదు. మొన్ననే పెదబాబు గారితో నీ చదువువిషయమై మాట్లాడాను. తప్పకుండా సహాయం చేస్తానని అతడు మాట యిచ్చాడు. చినబాబు గారితోకూడ చెప్పేను. అతడుకూడా సరే నన్నాడు. ఒక వేళ ఆ ఇద్దరు కాదు పోదు అంటే నువ్వేమీ దిగులు పడక్కరలేదు. మనకున్న రెండుఎకరాల మాగాణి అమ్మి వేసైనా నీచదువుకు ఎటువంటి ఆటంకంలేకుండా చేస్తాను. తెలిసిందా! నువ్వుమాత్రం మనజిల్లాకే ఫస్ట్ రావాలి!'

రామప్పపంతులు కొడుకును బాగా ఆకట్టుకున్నాడు.

తండ్రి ఇస్తున్న ప్రోత్సాహానికి రమాపతి ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

ఆరోజురాత్రి భోజనానికి ఇష్టమైనకూర లేకపోయినా - పరమానందంతో రమాపతి భోజనం చేశాడు. తమ్ముడిని ఎత్తుకొని ముద్దులలో ముంచాడు.

హరికేన్ లాంతరు వెలిగించి గదిలో పెట్టుకున్నాడు. మ్యాకల్ పుస్తకాలుతీసి కొంతసేపు చదివాడు. ఆతరువాత నోట్సులు తీశాడు. నోట్సులు ఒకటికి రెండుసార్లు చదివాడు, పూర్తి తృప్తినీయలేదు. రకరకాల పుస్తకాలు రెఫెర్ చేసి మరలా నోట్స్ ప్రిపేర్ చేయాలి! ఇకనుండి ఏరోజు పాఠాలు ఆరోజే చదవాలి! డౌట్సువుంటే బిడియపడకుండా టీచర్సునడిగి నివృత్తి చేసుకోవాలి. అప్పుడే ఎక్కువ మార్కులు తెచ్చుకోడం సాధ్యమవుతుంది.

ఆలోచనలకు రమాపతి ఫుల్‌స్టాప్ పెట్టేడు.

అసైన్‌మెంటు బుక్ తెరచి అసైన్‌మెంటు పూర్తి చేశాడు.

గోడమీద గడియారం పదకొండు చూపించింది.

చల్లగాలికోసం రమాపతి వీధిలోకి వచ్చాడు.

అయిదునిముషాలు నిలబడి గదిలోకి వచ్చేశాడు.

లాంతరువత్తి తగ్గించి రమాపతి మంచంమీద నడుం వాల్చేడు.

అతడి మనస్సు హుషారుగా వుంది. నిద్ర పట్టడం లేదు, భవిష్యత్ గూర్చి ఆలోచనలు ఉక్కిరి బిక్కిరి చేశాయి.

క్షణక్షణానికి తండ్రి అన్నమాటలు గుర్తుకు వస్తున్నాయి.

ఊహాలోకాల్లో మనస్సు పరుగెత్తసాగింది.

డాక్టర్ అయితే బాగుంటుందా?

ఇంజనీరింగ్ అయితే బాగుంటుందా?

సైంటిస్ట్ అయితే బాగుంటుందా?

ఏదో ఒక నిర్ణయం టెన్త్‌క్లాస్‌లోగా చేసుకోవాలి. ఆ నిర్ణయం ఆధారంగానే ఇంటర్‌లో గ్రూప్ తీసుకోవడం జరుగుతూంది.

మిద్దెనుండి ఎలుక ఒకటి దుబ్బున క్రిందపడింది.

త్రుళ్ళిపడ్డాడు రమాపతి,

ఎలుక గదినుండి బయటకు పారిపోయింది.

రమాపతి మళ్ళీ ఆలోచనలలో పడ్డాడు.

డాక్టర్‌వృత్తి చాల గొప్పది! రోగులకు సేవచెయ్యడం ద్వారా ఆత్మ సంతృప్తి పొందొచ్చు. ఆరుమాసాల క్రిందటి రోజులు గుర్తుకు వచ్చాయి. పెద్దబాబుగారికి ఒంట్లో బాగు లేనప్పుడు అతన్తో వైజాగ్‌లో కె. జి. హెచ్. కి వెళ్ళడం తటస్థించింది. కె, జి. హెచ్. వార్డుల్లో డాక్టర్లు తెల్లటి యూనిఫారాలు వేసుకొని రోగుల ప్రాణాలు కాపాడడానికి దివినుండి భువికి వచ్చిన దేవతల్లా తిరగడం - ఎప్పటికీ మరపురాని దృశ్యం.

ఆ దృశ్యం మన అనుభవంలోకి రాబోతూంది. తనది ఎంతటి అదృష్టం.

నల్లి కరవడంతో రమాపతి ఆలోచనలకు మళ్ళీ అంతరాయం కలిగింది.

నల్లిని చంపడానికి మంచంనుంచి లేచాడు. నల్లి కనిపించలేదు. గోడమీద నాగార్జునసాగర్ డామ్ చిత్రం వున్న కేలండరు కనిపించింది.

రమాపతి మనస్సు ఇంజనీరింగ్‌వైపు వరుగెత్తింది. బాగా ఆలోచించి డాక్టరుకన్నా ఇంజనీర్ గొప్పవాడని తేల్చిపారేశాడు. డాక్టర్ చేసేసేవలు కొంతమంది వ్యక్తులకే పరిమిత మివ్వగలదు. కాని, ఇంజినీర్ సేవలు పరోక్షంగా కోట్లాదిమందికి ఉపయుక్త మివ్వగలవు. ఒక యింజనీర్ సృష్టించిన ఒక ప్లాన్ కోట్లమంది ఆకలిని చల్లార్చగలదు. ఆహారసమస్యను ప్రపంచం నుంచి తరిమివెయ్యగలదు. అందుకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అంతటి ఇంజనీర్ అవ్వాలి. రాష్ట్రాన్ని కాదు, దేశాన్నే ఉద్ధరించాలి.

రమాపతి ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరి అవుతూన్నాడు. ఆ ఆలోచనలమధ్య స్కూల్లో హెడ్‌మాస్టరు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.

అణుశక్తి దుర్వినియోగంవల్ల అణుధార్మిక కిరణాలు వాతావరణాన్ని కలుషితం చేస్తాయట. ఆ కిరణాలు ప్రాణికోటి మనుగడమీద చెలగాట మాడతాయట. ఆ ప్రమాదం నుండి జీవకోటిని రక్షించాలి. అణుధార్మిక కిరణాలను శక్తిహీనంచేసే రసాయనాన్ని కనిపెట్టాలి. అందుకు సైంటిస్ట్ అవ్వాలి.

ఆలోచనలతో మెదడు వేడెక్కిపోయింది. నిద్ర పట్టనంటుంది. మంచంపై అసహనంగ దొర్లుతున్నాడు.

అంతలో —

వెనుక గదినుండి అస్పష్టంగా గుసగుసలు.

రమాపతి ఉత్సుకతతో మంచంపై కూర్చున్నాడు. చెవులు నిక్కించి వినసాగేడు,

'మన అబ్బాయి చదువుకు పెదబాబుగారు. చినబాబుగారు సాయం చేస్తారనడం నమ్మదగిందేనండీ?

తల్లి గొంతు.

'పిచ్చిమొహమా! రమాపతితో అన్నమాటలు నిజమనుకున్నావా? పెదబాబుగారు, చినబాబుగారు పిల్లికి బిచ్చం పెట్టని మనుష్యులు. నా నౌఖరీ వాళ్ళు తీసేయకుండావుంటే అదే పదివేలు.' తండ్రిగొంతు.


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

విడి ప్రతి ... 75 పైసలు

సంవత్సర చందా ... రూ. 15-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 079.


'మరి! రమాపతితో ఎందుకు అబద్ధమాడారు.'

'అదంతే! డాక్టర్నో ఇంజనీర్నో అయిపోతానన్న ఆశతో కష్టపడి చదువుతాడు. ఎక్కువమార్కులు తెచ్చుకుంటాడు. ఆ మార్కులతో రైల్వేలోనో పోస్టల్‌లోనో ఉద్యోగం దొరికితీరుతుంది. అప్పుడు మన దరిద్రానికి కాలం తీరుతుంది. అంతే!

తండ్రి ఇంకా ఏదో చెప్పుకుపోతున్నాడు. రమాపతి వినేస్థితిలో లేడు. నైరాశ్యంతో స్పృహకోల్పోయి కుప్పలా కూలిపోయాడు.


ఎల్లప్పుడూ - మాచే తయారు చేయబడిన

♦ పావ్‌లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్

♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్

బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.

TRADE MARK

MEXICO KNITTING MILLS

Phone: 22016

MEXICO KNITTING MILLS

43-A, Cauvery St—TIRUPUR - 638602